# డా॥వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం

**వెంకటరామన్నగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**LAUNCHING**
**of**
**A FLAGSHIP PROGRAM**

# మన గ్రామం - మన విశ్వవిద్యాలయం

# వైస్-ఛాన్సలర్ టు విలేజ్

**on 2$^{nd}$ October, 2020 by**



**Dr.T.Janakiram**
**Vice-Chancellor**

# డా॥ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం

## మన గ్రామం - మన విశ్వవిద్యాలయం

## "వైస్ ఛాన్సలర్ టు విలేజ్"

*A Flagship Programme for Horti Development in Rural Area*

భారతదేశంలో మొట్టమొదటి ఉద్యాన విశ్వవిద్యాలయం 1985 సంవత్సరంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్థాపించింది. 22 సంవత్సరాల తరువాయి 2007 సంవత్సరం జూన్ 26వ తేదీన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు "ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం" పేరుతో పశ్చిమ గోదావరి జిల్లాలో ఏర్పాటు చేశారు. తద్వారా దేశంలోనే రెండవ ఉద్యాన విశ్వవిద్యాలయంగా, దక్షిణ భారతదేశంలో మొదటి ఉద్యాన విశ్వవిద్యాలయంగా అప్పటి "ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం" నేటి, **"డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం"** ఘనతకెక్కింది.

"భారతదేశపు ఆత్మ గ్రామాలలోనే ఉన్నదని" బాపూజీ అన్నారు. సంపూర్ణ గ్రామ వికాసం కొరకు కేంద్ర ప్రభుత్వం **"సబ్ కా సాత్, సబ్ కా గావ్, సబ్ కా వికాస్"** అనే నినాదాన్ని ఇచ్చి గ్రామీణ సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్థాయిలోనే పరిపాలనా, జవాబుదారీతనం, అభివృద్ధి వికేంద్రీకరణలను సాధిస్తుంది.

భారతదేశంలోనే గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు అన్ని సేవలను ఒక కేంద్రం ద్వారా అందించుటకు **"రైతు భరోసా కేంద్రాలను"** ఏర్పాటు చేయటం, ప్రతి గ్రామీణ కుటుంబానికి ప్రభుత్వం తరపున బాధ్యతకలిగి అధికారులను ఏర్పరచి, కుటుంబస్థాయి లోకి పరిపాలన మరియు అభివృద్ధిని వికేంద్రీకరించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ స్ఫూర్తితో డా॥ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా॥ టి. జానకిరామ్ గారు బాధ్యతలు చేపట్టిన నాడే **"వైస్ ఛాన్సలర్ టు విలేజ్"** అనే కార్యక్రమాన్ని ప్రకటించారు.

ఈ క్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం సేవలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామస్థాయిలోకి తీసుకువెళ్ళి, వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో రాబోయే 3 సంవత్సరాలలో 129 గ్రామాలను ఉద్యాన ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే సత్ సంకల్పంతో **"మన గ్రామము-మన విశ్వవిద్యాలయం"** అనే కార్యక్రమం ప్రతిపాదించడమైనది.

డా॥ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో ఉన్న వివిధ సంస్థలు అనగా 20 పరిశోధనా కేంద్రాలు, 04 కృషి విజ్ఞాన కేంద్రాలు, 08 ఉద్యాన కళాశాలలు, 11 ఉద్యాన పాలిటెక్నిక్‌లో మొత్తం 43 సంస్థలు ఈ కార్యక్రమాన్ని **"మన గ్రామము- మన విశ్వవిద్యాలయం"** పేరుతో అమలు చేయాలి. ఇందుకొరకు తమ సంస్థ ఉన్న జిల్లాలో 20 కిలోమీటర్ల పరిధిలో ఒక గ్రామాన్ని **"వైస్ ఛాన్సలర్ టు విలేజ్" (మన గ్రామము-మన విశ్వవిద్యాలయం)** కార్యక్రమము కొరకు ఎంపిక చేసుకోవాలి.

## II. ఎంపిక చేసుకోవడానికి ఆయా గ్రామాలలో చూడవలసినవి

1) రైతు భరోసా కేంద్రం/ పాఠశాల ఉన్న గ్రామానికి ప్రాధాన్యత

2) ఉద్యాన పంటలు పండించే గ్రామానికి ప్రాధాన్యత

3) రోడ్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం ఉంటే మంచిది.

## III. ఎంపిక చేయబడిన 43 గ్రామాలలో, డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి వారి మార్గదర్శకత్వంలో దిగువ కార్యక్రమాలు చేపట్టాలి

1) రైతు భరోసా కేంద్రాలకు(RBK) సాంకేతిక సలహాలు, IEC మెటీరియల్ అందించడం

2) మహిళా గ్రామైఖ్య సంఘం మరియు అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇప్పించడం మరియు పెరటి పోషక తోటలు పెంపకం ప్రోత్సహించడం.

3) పాఠశాల విద్యార్థులకు ఉద్యాన రంగంపై, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం.

4) పాఠశాల విద్యార్థులను ఒక రోజు ఆయా సంస్థలకు ఆహ్వానించి, క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం.

5) ప్రభుత్వ కార్యాలయాలు అనగా గ్రామపంచాయతీ, పాఠశాలలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం మొదలగు భవనాల ప్రాంగణంలో మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి ప్రోత్సహించడం.

6) ఉద్యాన రైతులకు నాణ్యమైన మొక్కలు మరియు భూసార పరీక్ష లాంటి విషయాలపై సాంకేతిక సహకారం కల్పించడం.

7) ఉద్యాన పంటలలో పంటకోత అనంతరం యాజమాన్యం మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

## IV. కార్యాచరణ ప్రణాళిక

1) ఎంపిక చేసుకొన్న గ్రామములో, గ్రామ పంచాయతీ సమన్వయంతో గ్రామ సభ నిర్వహించి ఒక కార్యాచరణ ప్రణాళిక / విలేజ్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

2) డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని పరిశోధనా స్థానాలు/కృషి విజ్ఞాన కేంద్రాలు/ ఉద్యాన కళాశాలలు/ ఉద్యాన పాలిటెక్నిక్‌లకు చెందిన శాస్త్రవేత్తలు మరియు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి నెలలో కనీసం రెండు రోజులు గ్రామాన్ని సందర్శించి, ఆయా కార్యక్రమాలు చేపట్టాలి.

## V. లక్ష్యం

రాబోయే 3 సంవత్సరాలలో రాష్ట్రంలోని మొత్తం 13 జిల్లాల్లో, ఈ యూనివర్సిటీ పరిధిలోని 43 సంస్థల పరిధిలోని 129 గ్రామాలను, ఉద్యాన రంగంలో మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం.

## VI. ఆశించే ఫలితాలు

1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాలు (ఆర్.బి.కె.)లను సాంకేతిక పరంగా పటిష్టం చేయడమే **"విసి టు విలేజ్"** ముఖ్య ఉద్దేశ్యము.

2) ఉద్యాన పరిజ్ఞానాన్ని గ్రామస్థాయిలోకి తీసుకొని వెళ్ళి, గ్రామాలను ఉద్యాన రంగంలో అభివృద్ధి చేయడం.

## VII. పర్యవేక్షణ కమిటి

ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించుటకు ఈ దిగువ తెలియజేసిన కమిటీని ప్రతిపాదించడమైనది.

| | | |
|---|---|---|
| **1) వైస్‌ఛాన్సలర్** | : | ఛైర్మన్ |
| **2) డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్** | : | సభ్యులు |
| **3) డీన్ ఆఫ్ హార్టికల్చర్** | : | సభ్యులు |
| **4) డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్** | : | సభ్యులు |
| **5) డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్** | : | సభ్యులు |
| **6) పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్** | : | సభ్య కార్యదర్శి |

టి. జానకిరామ్

**డా॥.టి.జానకిరామ్**
**ఉపకులపతి**